ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -74 పేజీలు - 04 వెల - 04/- మంగళవారం 24 డిసెంబర్ 2024



# క్రిస్టియానిటీ కరుణ, ప్రేమ, సేవకు ప్రతీక

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు..

ఆంధ్ర ప్రగతి విజయవాడ డిసెంబర్ 22: విజయవాడలో సోమవారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% సెమీ క్రిస్మస్ వేడుకలను మీ అందరితో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కేట్ కట్ చేశారు. లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.క్రిస్టియానిటీ కరుణ, ప్రేమ, సేవకు ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే క్రైస్తవ విద్యాసంస్థలు, ఆసుపత్రులు దేశ ప్రజలకు సేవలందిస్తున్నాయని వివరించారు. ఎన్టీఆర్ కూడా గుంటూరు ఏసీ కాలేజీలోనే చదువుకున్నారని చెప్పారు. క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.గుంటూరులో క్రైస్తవ భవనాన్ని మేం పూర్తి చేసి తీరతామన్నారు. క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

మిగతా 2లో

## మైనార్టీల సంక్షేమానికి ఆద్యుడు చంద్రబాబు..!




గజినీ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్.

-ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఏపీ సర్వనాశనం.

-చంద్రబాబుకు మైనార్టీలందరూ అండగా నిలవాలి.

-క్రిస్మస్ తేనేటి విందులో మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

# ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత

**హైదరాబాద్ సంస్థానంలో జన్మించిన శ్యామ్ బెనగల్**

**శ్యామ్ బెనగల్‌కు పేరు తెచ్చిన అంకుర్, మంథన్, జుబేదా తదితర సినిమాలు**

**ఇటీవలే 90వ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న శ్యామ్ బెనగల్**

ముంబై, డిసెంబర్23ఆంధ్ర ప్రగతి : భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనగల్ సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంకుర్, భూమిక, నిషాంత్, కలుగ్, మంతన్ సహా ఎన్నో సినిమాలను తెరకెక్కించారు. 1934లో డిసెంబర్ 14న హైదరాబాదు తిరుమలగిరిలో జన్మించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే సహా పలు అవార్డులు వరించాయి. శ్యామ్ బెనగల్‌గా



ప్రఖ్యాతిగాంచిన బెనగళ్ల శ్యామ్‌సుందరరావు హైదరాబాద్‌లోని తిరుమలగిరిలో 1934 డిసెంబర్ 14న జన్మించారు. **మిగతాది 2లో...**

# నేటినుంచి జగన్ పులివెందుల పర్యటన

## నాలుగ రోజుల పాటు సొతూరులోనే మకాం



కడప,డిసెంబర్23ఆంధ్ర ప్రగతి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నేటినుంచి పులివెందులలో పర్యటించ నున్నారు. మంగళవారంనుంచి నాలుగు రోజుల పాటు సొంత నియోజవర్గంలో జగన్ పర్యటిస్తారు. ఈ మేరకు పార్టీ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని.. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించిన అనంతరం పర్యటన మొదలవుతుంది. ఈ నెల 27న సాయంత్రం తిరిగి బెంగళూరుకు వెళ్ళిపోతారు. మంగళవారం ఉదయం 11 గంటలకు బెంగళూరు నుంచి ఇడుపులపాయ చేరుకుని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తారు. అనంతరం ప్రేయర్ హాల్‌లో జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. ఆ

# రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

## 44 గ్రామాల మంచినీటి పనులకు మరమ్మత్తులు -కృష్ణా జిల్లాలో పలు పనులకు శంకుస్థాపన



గుడివాడ డిసెంబర్23ఆంధ్ర ప్రగతి : కంకిపాడు మండలంలోని గొడవర్రు గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం పర్యటించారు. రూ.3.5 కోట్ల వ్యయంతో శరవేగంగా జరుగుతున్న గొడవర్రు -రొయ్యూరు రోడ్డు పనులను పవన్ పరిశీలించారు. ఇటీవల కంకిపాడులో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విజ్ఞప్తి మేరకు అధ్వాన్నంగా ఉన్న రొయ్యూరు రోడ్డును వెంటనే అభివృద్ధి చేయాలంటూ పవన్ ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు తుదిదశకు చేరుకోవడంతో పవన్ పరిశీలించారు. స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గం పరిధిలోని 44 గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరరా వ్యవస్థకు మరమ్మత్తులు చేపట్టారు. గ్రామీణ ప్రాంతంలో నీటి సరఫరా సరిగా లేదన్న విషయం పల్లె పండుగ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ దృష్టికి గుడివాడ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము తీసుకురాగా... రూ. 3.8 కోట్ల నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో పంచాయతీకి రూ. 4 లక్షల ఖర్చు చేసి ఫిల్టర్ బెడ్లు మార్పు చేశారు. 14 గ్రామాల పరిధిలో ఫిల్టర్ బెడ్ల మార్పు పక్రియ పూర్తి అయిన క్రమంలో సోమవారం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మల్లాయపాలెం రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రం వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.

మిగతాది 2లో...

# బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ

## బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం

**బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు**

అమరావతి,డిసెంబర్23ఆంధ్ర ప్రగతి : స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయ పరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారుమిగతాది 2లో...




# జూన్ 12కల్లా 1.18 లక్షల టిడ్కో గృహాలు పూర్తి

**టిడ్కోగృహాలను పూర్తికి రూ.102 కోట్ల చెల్లింపు**

**రూ.2,723 కోట్లతో అమరావతి పనులకు సిఎం ఆమోదం**

**సిఆర్‌డిఎ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రినారాయణ**



అమరావతి,డిసెంబర్23ఆంధ్ర ప్రగతి : రాజధాని అమరావతిలో మరో రూ.2,723 కోట్లతో నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ప్రారంభించాలని ఆదేశించారు. సచివాలయంలో జరిగిన సీఆర్డీఏ 44వ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఎల్పీఎస్ జోన్ 7, జోన్ 10లో మౌలిక వసతుల కల్పనకు నిర్ణయం తీసుకున్నారు. రాజధాని ఔటర్ రింగ్‌రోడ్డు, విజయవాడ బైపాస్ రోడ్డు ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఇప్పటి వరకు రూ.47,288 కోట్ల విలువైన పనులకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. మూడు సంవత్సరాల్లో అమరావతి రాజధాని అభివృద్ధి పనులను పూర్తి చేస్తాం అన్నారు. జధాని అభివృద్ధికి అయ్యే వ్యయా భారాన్ని ప్రజలపై ఒక్క పైసా కూడా వేయం అన్నారు. రాజధాని భూములు అమ్మగా వచ్చే సొమ్మునే రుణాలు తీర్చేందుకు ఉపయోగిస్తాం అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలను సమానం అభివృద్ధి పర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన ఇనిర్ణయించారు. సమావేశానంతరం వివరాలను మంత్రి నారాయణ వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ 12 వ తేదీ కల్లా 1.18 లక్షల టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తి చేసి, ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 44 వ సీఆర్డిఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు ,టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

# ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎం.ఎ. ఎకనామిక్స్‌లో పట్టా పొందారు. 1959లో ముంబయి కేంద్రంగా ఉన్న ఓ యాడ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా పనిచేశారు. మరో సంస్థలో క్రియేటివ్ హెడ్‌గా కొనసాగారు. 1962లో తొలి గుజరాతీ డాక్యుమెంటరీ రూపొందించారు. దశాబ్దం తర్వాత ఫీచర్ ఫిల్మ్‌ను ఆయన తెరకెక్కించారు. అనంత్ నాగ్, షాబానా అజ్మీ ప్రధాన పాత్రలో రూపొందిన ఆ చిత్రమే 'అంకుర్'. సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో జాతీయ అవార్డు అందుకుంది. 'నిషాంత్', 'మంథన్', 'భూమిక', 'సమర్', 'హరి- భరీ', 'మండి'.. ఇలా బెనగల్ దర్శకత్వం వహించిన దాదాపు అన్ని సినిమాలు అవార్డు దక్కించుకోవడం విశేషం. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన చివరి చిత్రం 'ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఏ నేషన్' గతేడాది విడుదలైంది. పలు లఘు చిత్రాలు, ధారావాహికలకూ బెనగల్ దర్శకత్వం వహించి తనదైన ముద్ర వేశారు. పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, ఏఎన్ఆర్ వంటి అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ లెజెండరీ దర్శకుడి మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు ప్రముఖులు, అభిమానులు సంతాపాలు తెలిపారు. బెనగల్ మృతికి ప్రధాని మోడీ సహా ప్రముఖులు సంతాపం తెలిపారు.

## క్రిస్టియానిటీ కరుణ, ప్రేమ, సేవకు ప్రతీక

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ సందర్భంగా గత పాలకులపై చంద్రబాబు మండిపడ్డారు%ొ% నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక దూసుకుపోవాలనే మనస్తత్వం మనస్తత్వం ఉన్నప్పటికీ ఆ వెసులుబాటు లేకుండా పోయిందన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన తనకు లేని కష్టాలు ఈసారి ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.గత 6 నెలల నుంచి రాత్రి పగలు కష్టపడి పరిశోధనలు చేసినా గత ఐదేళ్ల విధ్వంసానికి మార్గం దొరకడం లేదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాష్ట్రాన్ని బాగు చేయాలన్న లక్ష్యాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కలిసికట్టుగా పని చేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.
రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడం తన బాధ్యత అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు సవిత, కొల్లు రవీంద్రతోపాటు స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నందవరం చౌడేశ్వరి అమ్మవారికి 897 గ్రాముల వెండి విరాళం.



ఆంధ్ర ప్రగతి నందవరం డిసెంబర్ 23: నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి అనంతపురం వాస్తవ్యులు జి.జ్యోతిర్మయి కుటుంబ సభ్యులు అమ్మవారికి 897 గ్రాములు గల వెండి పల్లెంని కార్యనిర్వాహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ జి. కామేశ్వరమ్మ కు ఆలయ అర్చక, వేద పండితులకి అందచేశారు. వెండి పల్లెం విలువ 98450 రూపాయలు ఉంటుందన్నారు.

## రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

(మొదటి పేజీ తరువాయి)

స్టోరేజీ ట్యాంక్, ఫిల్టర్ బెడ్లతోపాటు- 14 గ్రామాల్లో మరమ్మతులకు ముందు, తర్వాత నీటి నమూనాలను పరిశీలించారు. క్షేత్ర స్థాయి పరిశీలన నిమిత్తం గుడివాడ నియోజకవర్గానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కి స్థానిక శాసనసభ్యులు వెనిగెండ్ల రాము ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గారు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ , జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.గుడివాడలో జనసేన, బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు.

## .బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్. శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే.....వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ది జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత...సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని....దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్లేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి.....న్యాయ పరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనబీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 బీసీ విద్యార్థుల హాస్టళ్లు ఉన్నాయి. వాటిల్లో బాలురు 58022 మంది, బాలికలు 37794 మంది ఉంటున్నారు. ప్రభుత్వ భవనాలు 660 ఉండగా, అ÷-దదె భవనాలు 450 ఉన్నాయి. గత ప్రభుత్వం పెట్టిన రూ.110.52 కోట్ల డైట్ బిల్లుల్లో రూ.76.38 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించగా రూ.34.14 కోట్లు పెండింగులో ఉన్నాయి...వాటిని కూడా చెల్లించాలని ఆదేశించారు. 2024-25 సంవత్సర బ్జడెట్‌లో ప్రభుత్వం రూ.135 కోట్లు కేటాయించింది. ఆగస్టు నాటికి కాస్మోటిక్ బిల్లులు కూడా రూ.20 కోట్లు పెండింగులో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.7.10 కోట్లు చెల్లించింది. విద్యార్థుల ట్రంక్ బాక్సులు, ఇతర వస్తువులకుగాను ప్రభుత్వం బ్జడెట్ లో రూ.18 కోట్లు కేటాయించింది. వీటిని త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేసి విద్యార్థులకు అందించనుంది. డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీల చెల్లింపు, ట్యూటర్ ఫీజు, హాస్టళ్ల మైనర్ రిపేర్లను వెంటనే పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు.

# మైనార్టీల సంక్షేమానికి ఆధ్యుడు చంద్రబాబు..!





-క్రిస్మస్ తేనేటి విందులో మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి విజయవాడ డిసెంబర్ 22:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లోని మైనార్టీల సంక్షేమానికి విప్లవాత్మక రీతిలో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసి మైనార్టీల సంక్షేమ ఆద్యుడిగా, మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలిచారని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి క్రైస్తవ పీఠాధిపతులు, పాస్టర్లు, ఫాదర్లు, క్రైస్తవులు తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రసంగించారు. 2002 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో క్రైస్తవ చర్చిల నిర్మాణానికి నిధులు ఇవ్వాలన్న నిర్ణయాన్ని ప్రకటించిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. అప్పట్లో హైదరాబాదులో మైనార్టీ వర్గానికి చెందిన సిక్కులకు కూడా గురుద్వారా నిర్మించిన ప్రభుత్వం టిడిపి దేనిని అన్నారు. మైనార్టీ వర్గాలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు తదితర వారందరి సంక్షేమానికి చంద్రబాబు నాయకత్వంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేశామని అన్నారు. విదేశీ విద్య, నైపుణ్య అభివృద్ధి పథకాలను మైనార్టీల ఆర్థిక పురోభివృద్ధికి, విద్యోన్నతికి అమలు చేసి మైనార్టీల సంక్షేమ పక్షపాతిగా చంద్రబాబు చేసిన కృషిని మంత్రి ఫరూక్ వివరించారు.

**గజినీకంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగన్**

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గజినీ మహమ్మద్ కంటే ఎక్కువ దోపిడీ చేసిన ఘనుడు జగనేనని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కడపలో హజ్ భవనానికి రూ. 24 కోట్లు ఇచ్చి నిర్మాణం పూర్తి చేస్తే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా సొంత జిల్లాలో హజ్ భవనాన్ని ఐదేళ్లుగా జగన్ పట్టించుకోకపోవడంతో నేడు శిథిలావస్థకు చేరిందని ధ్వజమెత్తారు. ఇది గత ప్రభుత్వ దుర్మార్గపు పాలన కు నిదర్శనమని, సిగ్గుచేటని అన్నారు. టిడిపి ప్రభుత్వం 945 చర్చిల నిర్మాణానికి రూ. 70 కోట్లు ఖర్చు చేస్తే, గత ప్రభుత్వం కేవలం 84 చర్చలకు రూ.5 కోట్లు మాత్రం ఖర్చు చేసిందని అన్నారు. మౌజాన్లకు గౌరవ వేతనం ఇచ్చిన తరహాలోనే చర్చిల పాస్టర్లకు కూడా గౌరవ వేతనం ఇవ్వడం ప్రారంభించిన ఘనత చంద్రబాబు దేనిని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో షాదీ ముబారక్, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక లాంటి పథకాలను నిరుపేద కుటుంబాలకు అందజేయడం జరిగిందని గత ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. హజ్ యాత్రకు రాయితీపై ముస్లింలను ఏ విధంగా పంపడం జరిగిందో, అదే తరహాలో క్రైస్తవులను కూడా జెరూసలేముకు పంపిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనిని, గత ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందో క్రైస్తవ సోదరులు ఆలోచించాలని అన్నారు.రూ. పది లక్షల కోట్లు అప్పులోకి రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో నెట్టారని, అప్పుకు వడ్డీ, అసలు కట్టేందుకు, రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారని అన్నారు. తీవ్ర సంక్షోభం లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు, రాష్ట్రం బాగుపడేందుకు, ప్రజలు బాగుపడేందుకు మాలో, మీలో కూడా మార్పు రావాలని, పనిచేసే వారికి అండగా నిలబడాలని, నూతన సంవత్సరంలో నూతన వరవడితో ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం రూ 4300 కోట్లతో బడ్జెట్లో కేటాయించడం జరిగిందని అన్నారు. మైనార్టీలందరూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, ఇదే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని ఫరుక్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 8700 మందికి పైగా పాస్టర్లకు టిడిపి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని, త్వరలో నిలిచిపోయిన గౌరవ వేతనం చెల్లింపులను పునరుద్ధరించేందుకు బడ్జెట్లో పెట్టడం జరిగిందన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలో సుభిక్ష పాలన, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి, ప్రభుత్వానికి, సంక్షేమ పథకాల అమలుకు క్రైస్తవులందరూ జీసస్ ను ప్రార్థించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని కోరారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం.!

- డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి -చట్టాలు వైద్యులకు వ్యతిరేకం కాదు: ప్రముఖ న్యాయవాది చల్లా అజయ్ కుమార్.






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23:
భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ,లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో ఆదివారం రాత్రి స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో "సైబర్ నేరాలు- జాగ్రత్తలు", "సైబర్ చట్టాలు", "వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు - తీసుకోవలసిన జాగ్రత్తలు" అన్న అంశాలపై వైద్యులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ కలిసి సదస్సు నిర్వహించడం జరిగింది. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, లీగల్ ఎయిడ్ సొసైటీ సర్వీస్ అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిల్లా అజయ్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల సైబర్ క్రైమ్ పోలీసు అధికారి మారుతి శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రులపై వైద్యులపై రోగి బంధువులు దాడి చేసిన సందర్భాలలో చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని, వైద్యులు రోగులకు తమ వంతు సేవలు నిరంతరం అందించాలని కోరారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది చల్లా అజయ్ కుమార్ మాట్లాడుతూ రోగి క్షేమం దృష్ట్యా, వైద్యపరమైన నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా, తమ శక్తి సామర్థ్యాల మేరకు వైద్యం అందించినప్పటికీ తగిన ఫలితాలు రానప్పుడు వైద్యులపై ఎటువంటి నిర్లక్ష్య ఆరోపణలు న్యాయస్థానాలలో నిలబడవని చెప్పారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యుల రక్షణ చట్టాన్ని బలోపేతం చేయాలని, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు అందినప్పుడు, సుప్రీంకోర్టు తీర్పులు, చట్టాలకు అనుగుణంగా అనుసరించాల్సిన నిర్దిష్ట విధి విధానాలు రూపొందించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తత పై నంద్యాల సైబర్ క్రైమ్ పోలీస్ అధికారి మారుతి శంకర్, సైబర్ చట్టాల గురించి న్యాయవాది పరమ గీతారావు, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు- వైద్యపరమైన జాగ్రత్తలు అన్న అంశంపై న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మాలిక్ భాష మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా వైద్య విభాగ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ వసుధ,లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్ ,కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి హిమబిందు,కోశాధికారి ప్రసాద్ ,అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..!











ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 23:
ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో ఘనంగా ఏర్పాటు చేసిన హైటీ క్రిస్టమస్ - 2024 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టియన్ హై టీ కార్యక్రమంలో సంతోషకరంగా ఉందన్నారు. క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్లు అధికారులు అందరూ కలిసి ఐకమత్యంగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రపంచమంతా క్రిస్మ స్ పండుగ జరుపుకుంటున్నారని... ఇది మనందరి పండుగని అందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా నిర్వహించుకోవడం మంచి శుభ పరిణామమని కలెక్టర్ సూచించారు. క్రిస్టియన్ సోదరులు స్మశాన వాటికలు కావాలని అడిగారని ఇందుకు సంబంధించి స్థలాలను గుర్తించి కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లలు క్రీస్తు జననం గురించి ఉత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు కలెక్టర్ చిన్నారులను అభినందించారు.
ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ మాట్లాడుతూ లోకరక్షకుడైన క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండగ దగ్గర పడుతోందనే సంతోషం హాజరైనవారి కళ్లల్లో కనిపిస్తోందన్నారు. సెమీక్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్రీస్తు శాంతి సందేశం.. ప్రపంచశాంతికి మార్గం చూపుతోందన్నారు. క్రైస్తవ సోదరులందరూ ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముందుగా క్రీస్తు సందేశాన్ని వివరిస్తూ ప్రత్యేక గీతాలు ఆలపించారు. వేడుకలకు హాజరైన అతిథులు, క్రైస్తవ సోదరులను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో డా. ఎల్. ఇమ్మానియేల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , విజయ భాస్కర్, ఏసన్న, మణి భాస్కర్, సుందర్, రాజు, పీటర్, జానయ్య, కిరణ్ కుమార్ , కౌన్సిలర్లు శ్రీదేవి , నాగార్జున మరియు టిడిపి వార్డ్ ఇన్చార్జిలు , టిడిపి వార్డు ప్రెసిడెంట్లు నాయకులు కార్యకర్తలు మరియు జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

# నేత్ర వైద్యుల ప్రాంతీయ వైజ్ఞానిక సదస్సు

**-కర్నూలు, నంద్యాల జిల్లా నేత్ర వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహణ.**
**-నిరంతర వైద్య విద్య ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తుంది: డాక్టర్ రవి కృష్ణ.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23:
నంద్యాల,కర్నూలు జిల్లాల నేత్ర వైద్యుల సంఘాల సంయుక్త నిర్వహణలో ఆదివారం నంద్యాల పట్టణంలోని మధుమణి ఆసుపత్రి సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ నేత్ర వైద్యుల సంఘం ఆధ్వర్యంలో, ఆప్తాల్మిక్ సొసైటీ అకాడమిక్ రీసెర్చ్ కమిటీ పర్యవేక్షణలో నేత్ర వైద్యుల కోసం" కంటిలో గ్లకోమా సమస్యలు" అన్న అంశంపై ప్రాంతీయ వైజ్ఞానిక వైద్య సదస్సు నిర్వహించారు.
నంద్యాల జిల్లా నేత్ర వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్బారెడ్డి అధ్యక్షతన, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర రెడ్డి, చీఫ్ పాట్రన్ డాక్టర్ జగన్మోహన్ నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ నర్సిరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మహిళా వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర ఆప్తాల్మిక్ సొసైటీ అకాడమిక్ రీసెర్చ్ కమిటీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ అన్ని విభాగాల వైద్యులు నిరంతరం వైజ్ఞానిక సదస్సులు నిర్వహించడం ద్వారా తమ వైద్య విజ్ఞానాన్ని మెరుగు పరుచుకోవాలని,ఆధునిక వైద్య విధానాలు,నూతన పరికరాల గురించి అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. డాక్టర్ లక్ష్మీ సౌజన్య మాట్లాడుతూ నంద్యాలలో ప్రాంతీయ నేత్రవైద్యుల వైజ్ఞానిక సదస్సు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ప్రత్యేక వైద్య విభాగాలలో ఒక్కోసారి ఒక అంశం మీద ప్రత్యేక సదస్సులు నిర్వహించడం ఆ జబ్బులపై లోతైన అవగాహన కల్పిస్తుందన్నారు.
నిర్వాహక కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర రెడ్డి, చీఫ్ పాట్రన్ డాక్టర్ జగన్మోహన్, కర్నూలు జిల్లా నేత్ర వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ నర్సిరెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నాగ సురేష్, డాక్టర్ సంజీవ్ సభలో ప్రసంగిస్తూ యువ నేత్ర వైద్యుల కోసం నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలు తరచూ నిర్వహించి వారికి ఆధునిక చికిత్స విధానాలపై కార్యశాలలు నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా ప్రజలకు ఆధునిక నేత్ర వైద్యాన్ని అందిస్తామన్నారు.
ఈ సదస్సులో వివిధ అంశాలపై ప్రత్యేక వక్తలుగా పాల్గొన్న
ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ క్రాంతి, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ విజయ, డాక్టర్ సింధూర మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో ఉపన్యసించారు.
వక్తలను ఆహ్వాన కమిటీ తరపున సత్కరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు ,అనంతపురం తదితర జిల్లాల నుండి నేత్ర వైద్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి.!


**-పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 248 ఫిర్యాదులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియ.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23:
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను నాణ్యతతో సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లా నలుమూల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమస్యలను క్షుణ్ణంగా విని మానవతా దృక్పథంతో సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు రసీదు ఇవ్వడంతో పాటు ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. నాణ్యతగా పరిష్కరించకపోవడం వల్లే జిల్లా కలెక్టర్ లాగిన్ లో రీ ఓపెన్ అవుతున్నాయని గడువులోగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన విశ్లేషణాత్మక నివేదికలను ప్రతి అధికారి క్షుణ్ణంగా చదివి అందులోని లోపాలను సరి చేసుకొని ప్రజా సమస్యలను మరింత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు ఇచ్చిన అర్జీని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలన్నారు. ఇంగ్లీషులో కాకుండా తెలుగులో పూర్తిస్థాయి వివరణలను ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న 2673 ప్రజా సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద ఇంకా 20 లక్షల పది దినాల లక్ష్యాన్ని అధిగమించాల్సి ఉందని ప్రతిరోజు 35 వేల పని దినాల లక్ష్యాన్ని కేటాయించుకొని ఆ మేరకు పనులు చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ పెరిగితే తప్ప సిసి రోడ్లు, పశువుల షెడ్లు మంజూరు కావని నిర్దేశించిన లక్ష్యం మేరకు లేబర్ బడ్జెట్ మొబలైజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
1)పాణ్యం మండలం తొగర్చేడు గ్రామ నివాసి మునలయ్య తనకున్న సర్వే నెంబర్ 80 లో 12.57 ఎకరాల పట్టా భూమి రీ సర్వేలో వక్ఫ్ భూమిగా మార్చారని దయతో పట్టా భూమిగా మార్చి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2)ఆళ్లగడ్డ వాస్తవ్యులు శ్రీనివాసరావు తాను మాజీ సైనికుడునని ఇంటి పన్ను మినహాయించాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ అమలుపరచడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 248 మంది అర్జీదారులు తమ సమస్యలను పరిష్కార నిమిత్తం జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత కాలం వ్యవధిలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# 38 వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో
# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.







ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23:
నంద్యాల పట్టణంలోని వైయస్సార్ నగర్ లో 38 వార్డు ఇంచార్జ్ టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు ముందుగానే సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా రెండు రోజుల నుండి ముమ్మరంగా సాగుతున్నాయి,దైవ సేవకులు పాస్టర్లు పాల కిషోర్, సోమ్లా నాయక్, యూసఫ్ నాయక్, బాలరాజ్, స్టీవెన్ జోసఫ్, సామెల్, ఇజ్రాయిల్, సుందరం, ఉత్తర జోసెఫ్, ఏంజెల్ , పాల్గొని తాటికొండ బుగ్గ రాముడు స్వగృహం నందు సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు అనంతరం ఇంట్లో కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పాస్టర్లు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా యేసుక్రీస్తు ప్రభువు పునరుద్ధానుడై జన్మించిన జననము గూర్చి బైబిల్ నుండి వివరించి ప్రార్థనలు చేశారన్నారు. చిన్నపిల్లల నాట్యాలతోను, పెద్దల సంగీత వాయిద్యాలతో, ప్రతి వీధిలో, ప్రతి సందులో, ఏసుక్రీస్తు సువార్తను ప్రకటించారు. డిసెంబర్ 25 క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మందిరానికి వచ్చి ప్రార్థన మందిరాలలో పాల్గొనాలని పాస్టర్లు సూచించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది స్టేట్ మార్క్ ఫ్రెండ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ, వైఎస్ఆర్ నగర్ లో నేను రెండో సంవత్సరం పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని నన్ను ఆహ్వానించిన 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడును ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అలాగే ఈ క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగని క్రీస్తు బోధనలు ఆచరణీయమని, దయామయుడు అయిన ఏసు మానవాళి కోసం రక్తంచిందించారని తెలిపారు, ఏసుక్రీస్తును కీర్తిస్తూ ప్రార్థనలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు...38 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూక్రిస్మస్ పండుగ సందర్భంగా నా వంతుగా 38 వార్డు ప్రజలకువితంతువులకుమహిళలకు ,వికలాంగులకు, సుమారు 300 వందల మందికి పైగా బట్టలు పంపిణీ 100 మందికి పైగా పాస్టర్లకు దైవ సేవకులకు ,నూతన వస్త్రములను ప్యాంటు, షర్టు కలిగిన జత బట్టలను మార్క్ ఫ్రెండ్ స్టేట్ డైరెక్టర్ తులసి రెడ్డి, చేతుల మీదుగా పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమని ఈ సంవత్సరం నా మనవడి నామకరణం సందర్భంగా ఈ క్రిస్మస్ వేడుకలను ఇంత పెద్ద ఘనంగా నిర్వహించడం ఇదే మొదటి సారని అందరూ కూడా నా మనవడిని మనసారా ప్రజలందరికీ దీవెనలు ఆ క్రీస్తు యేసు దీవెనలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు,అలాగే మనం కూడా ఆ యేసు క్రీస్తు చెప్పిన విధంగానే శత్రువులను ప్రేమించాలని,వారి తప్పులను క్షమించాలని బోధించిన క్రీస్తు శాంతిదూత అని కొనియాడారు. ఆయన బోధనలు కేవలం ఏదో ఒక మతానికి మాత్రమేసంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మేలు చేసేవని అన్నారు. క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగని, ప్రేమ..శాంతితో జీవిస్తూ ఆ ప్రేమమూర్తి మార్గంలో పయనిద్దామనిపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో దైవజనులు పాస్టర్లు పాల కిషోర్, సోమ్లా నాయక్, యూసఫ్ నాయక్, బాలరాజ్, స్టీవెన్ జోసఫ్, సామెల్, ఇజ్రాయిల్, సుందరం, ఉత్తర జోసెఫ్, ఏంజెల్, టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ,తాటికొండ మహేష్,షేక్ మున్నా, మద్ద నవీన్,ఆలీ,ప్రజలు పాల్గొన్నారు.

# రాయల్ పాఠశాల యందు ఘనంగా జాతీయ రైతుల దినోత్సవం




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23:
రాయల్ పాఠశాల యందు శ్రీ మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మదినానికి జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. పట్టణంలోని నడిగడ్డ రాయల్ పాఠశాల యందు జాతీయ రైతు లా ధీనోత్సవం విద్యార్థులు ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ వి ఎషక్ వాలి అద్వర్యంలో జరిగింది కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ వి యాకూబ్ మరియూ రైతు బిడ్డా భీమవరం రామచంద్రారెడ్డి మరియు నంద్యాల రైతు సుదర్శన్ పాల్గొన్నారు దా వి యాకూబ్ మాట్లడుతూ దేశనిక్ రైతులు వెన్నెముక లాంటి వారని కోట్లాది ప్రజలకి అకలీ తీర్చడానికి రైతు పండించిన పంటలు ద్వార అందరికి ఆహారం లబ్యమవుతున్నావని రైతే రారాజు అని రైతులని గౌరవించవలసిన భాధ్యత మన అందరి పైనా ఉన్నదని తెలియజేయడం జరిగింది ముఖ్య అతిదిగా వీచినటువంటి రామచంద్రారెడ్డి మాట్లాడు తూ రైతులని ఉద్దేశించి తను రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి ని గత 50 సంవత్స రాల నుండి వ్యవసాయం చేసి జీవనం గడుపుతున్నానని చెప్పారు అదేవిదంగా రైతూ ఈ దేశానికి ఎంతో అవసరం అని వారి గురించి అద్భుతమైన వాక్యాలు చెప్పారు అనంతరం. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిథులుగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో రాయల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వి యాకుబ్ కరస్పాండెంట్ ఇషాక్ వలి సుదర్శన్ ఉపాధ్యాయులు రిజ్వాన, సుమతి, చాందిని, ఫర్జానా, హుస్సేన్ భాష, సమీర్, అన్వర్ పాల్గొనడం జరిగింది.

# శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తితిదే కార్యక్రమాలు.



ఆంధ్ర ప్రగతి పత్తికొండ డిసెంబర్ 23:
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి శుక్రవారం వరకు పత్తికొండలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రతి రోజు సాయంత్రం 6-00 గంటల నుండి 8-00 గంటల వరకు మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డిచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అమరావతి శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ పత్తికొండ ప్రఖండ అద్యక్షులు వీరరాజు, ఆర్.ఎస్.ఎస్. ప్రముఖ్ రామలింగయ్య, ప్రముఖ నాటక రంగ కళాకారులు పాయసం పెద్ద రంగారెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు కోదండరాం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి గొడవలు పడిన వ్యక్తి కి 2 రోజుల జైలు శిక్ష.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23:
నంద్యాల పట్టణము హరిజన పేట కి కొమ్ము మధు ఏ గొడ్డలి తండ్రి వెంకటేశ్వర్లు అను వ్యక్తి మద్యము తాగి అసభ్యంగా ప్రవర్తించినదున పోలీస్ స్టేషన్కు తీసుకుని వచ్చి అతని పై కేసు నమోదు చేసి గౌరవ రెండవ తరగతి మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా అతనికి గౌరవ కోర్ట్ వారు 2 రోజుల జైల్ శిక్ష విధించడం జరిగింది. అనంతరం అతన్ని నంద్యాల జైల్ లో అప్పగించడమయినది. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో ఎవరయిన తాగి గొడవలు పడినా మహిళ లతో మరియు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారము కఠినమయిన చర్యలు తీసుకుంటాము.

# చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించండి

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 23:
చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించి చేనేత కార్మికులకు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా బనగానపల్లె మండలం, నందివర్గ గ్రామ చేనేత స్టాల్ ను ప్రారంభించి అధికారులందరిచే చేనేత వస్త్రాలను కొనుగోలు చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రతివారం ధరించాలని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని ఈ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరూ చేనేత వస్త్రాలు ధరించి చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. ఇటీవల తాను నందివర్గం చేనేత సొసైటీని సందర్శించారని 100 కుటుంబాలు 13 మగ్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రెండు మగ్గాల్లో చీరలు, మిగిలిన మగ్గాల్లో లుంగీలు, టవల్స్ మాత్రమే నేస్తున్నారని రోజు ఒక్కొక్కరికి 180 నుండి 190 రూపాయలు మాత్రమే కూలి గిట్టుబాటు అవుతుందోన్నారు. పేద స్థితిలో ఉన్న చేనేత సొసైటీలను ఆదరించి చేనేత ఉత్పత్తిదారులకు చేయూతను అందించాలని కలెక్టర్ అధికారులకు సూచిస్తూ అధికారులందరి చేత చేనేత వస్త్రాలను కొనుగోలు చేయించారు.

# ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే సుపరిపాలన.!

### -రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 23: పేద ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో సుపరిపాలన వారోత్సవాలపై వర్క్ షాప్ నిర్వహించారు. డిఆర్ఓ రామునాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 25న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా సుపరిపాలన వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో సుపరిపాలన అందించాలన్న ప్రధాన ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన వారోత్సవంగా పరిగణించారన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి అకుంఠిత దీక్ష, అవిరళం కృషి, అవిశ్రాంత శ్రమ ఉండాలన్నారు. ప్రజల దుఃఖాలను, బాధలను అర్థం చేసుకొని సమస్యలను పరిష్కరించిన నాడే సుపరిపాలన అవుతుందన్నారు. మంచి ఉద్దేశంతో మంచి మంచి పనులను చేపడితే ఏదైనా సాధ్యమవుతుందన్నారు.ఏ ప్రభుత్వమైనా ప్రజలకు జవాబుదారీతనంతో, అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, ఉత్తర్వులు చిత్తశుద్ధితో అమలు చేయడంతో పాటు ప్రజల దగ్గరికి చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రాదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులకు భంగం కలగకుండా ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించిన నాడే సుపరిపాలన అవుతుందన్నారు. అర్థశాస్త్ర రచయిత కౌటిల్యుడు సంక్షేమ అభివృద్ధికి పాటుపడిన అంశాలను వివరించారు.సుస్థిర అభివృద్ధి సంబంధించిన 17 అంశాలను అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు కావాల్సిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం కింద పొందవచ్చన్నారు. భారతీయ నాగరికత సురక్ష సంహిత సంస్కారలకు నాంది పలికి సత్వరమే న్యాయం అందించడానికి వీలయ్యిందన్నారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయం ఏర్పాటు చేసుకొని అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి పథంలో నడిపించగలమన్నారు. పేద ప్రజలకు ఎలాంటి సర్వీసులు అందిస్తే జీవన ప్రమాణాలు పెంపొందుతాయో సంబంధిత అంశంపై సుదీర్ఘ ప్రణాళిక వేసుకోవాలన్నారు. అంతిమంగా ప్రతి వ్యక్తి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే సుపరిపాలన ప్రధాన ఉద్దేశం అని కలెక్టర్ తెలిపారు.

## బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా జరిగిన జాతీయ రైతు దినోత్సవం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23: నంద్యాల పట్టణం లోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అ కాడమీ పాఠశాలలో డిసెంబర్ 23వ తేదీన అనగా శనివారము జాతీయ రైతు దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎం.జి. వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక లాంటివాడు రైతు లేనిదే మనిషి లేడు. దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది అందుకే జై జవాన్ జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావనిలో వినిపిస్తుంది రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ చేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం ఆయన డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవం గా ప్రకటించింది భారతదేశ ఐదవ ప్రధానమంత్రిగా సేవలను అందించారు భారతదేశపు రైతుల విజేతగా రైతు బంధువుగా పేర్కొన్నారు భారత ప్రభుత్వం ఆయన చిత్రంతో 1998 29న తపాలా బిళ్ళను విడుదల చేసింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు అందరూ కలిసి మహానందికి వెళ్లి అక్కడ ఉండే పొలాల్లో రైతులు చేసే పనులను స్వయంగా వారి చేస్తూ రైతులు పడే శ్రమను కష్టమును గురించి చక్కగా తెలియజేశారు మరియు రైతు గొప్పతనాన్ని వివరించే పాటలు,ఉపన్యాసాలు లఘు నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ మాధవీలత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరి నెలలో జరగబోవు గ్రామ సభలు పకడ్బందీగా నిర్వహించండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23: ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజ కుమారి ,ఐఏఎస్ గారికి మరియు నంద్యాల జిల్లా పంచాయతీ అధికారి జమీ ఉల్లా కి జనవరి నెలలో జరుగబోవు గ్రామ సభలు సక్రమంగా జరిగే విధముగా చర్యలు చేపట్టాలి అని వినతి పత్రం అందజేశారు.అధికారులు కూడా వారి కింది సిబ్బందికి సమాచారం పంపిస్తామని ,గ్రామ సభలు నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమళ్ళ రహీమ్ తెలిపారు.ఈ సందర్భముగా ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం జి ఓ నంబర్ 791 / 2013 ప్రకారం ప్రతి సంవత్సరం తప్పనిసరిగా నాలుగు గ్రామ సభలు నిర్వహించాలని ఉన్నది.అందులో భాగంగా జనవరి రెండవ తేదీ నుండి జరుగబోయే గ్రామ సభలు సక్రమంగా అనగా గ్రామములో దండోరా వేయించడం,ప్రధాన కూడళ్లలో నోటీసు బోర్డు లను అతికించడం, గ్రామములో ఉన్న ప్రజాసంఘాల,మరియు పొదుపు సంఘాల నాయకులు కు ఆహ్వానించడం, హాజరైన సభ్యులందరికీ కూర్చోవడానికి వసతి కల్పించడం. వంటి చర్యలు చెపడితే అపుడు గ్రామ సభలో ఆ యా గ్రామ ప్రజలు ఎక్కువ సంఖ్య లో హాజరై గ్రామ సభలు విజయవంతం కావడానికి అవకాశం ఉన్నది. గ్రామానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కచ్చితంగా ప్రతి గ్రామ సభలో పాల్గొనాలి. గ్రామ సభలు సమావేశాలు ను ఆడియో, వీడియో ల ద్వారా రికార్డ్ చేయాలి, ఇలాంటి చర్యలు ప్రతి గ్రామ కార్యదర్శి చేపట్టే విధముగా జిల్లాలోని ప్రతి గ్రామ కార్యదర్శి కి ఆదేశాలు ఇవ్వాలని జిల్లా అధికారులను కోరడం జరిగింది అని ఆకుమల్లా రహీమ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమాళ్ల రహీమ్, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ప్రసన్న కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ,జిల్లా కోశాధికారి రహంతుల్లా,నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి శివ శంకర్,పట్టణ ఉపాధ్యక్షుడు ఆటోనగర్ వాసు, ఛాబోలు శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో సమస్యలు ఫుల్.. దరఖాస్తులు నిల్..!

### -ప్రజా పరిష్కార వేదిక లో ఒక్కరు కూడా దరఖాస్తు చేయని వైనం.

### -ప్రజా పరిష్కార వేదికలో సమయపాలన పాటించని అధికారులు.

ఆంధ్రప్రగతి బండి ఆత్మకూర్ డిసెంబర్ 23: బండి ఆత్మకూరు మండలంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా పరిష్కార వేదికలో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులపై నమ్మకం లేదా, లేక ప్రజా పరిష్కార వేదికపై అవగాహన కల్పించుటలో అధికారులు వైఫల్యం చెందార అన్న విమర్శలు మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. బండి ఆత్మకూరు మండలంలో జరిగే ప్రజా పరిష్కార వేదికలో మండల స్థాయి అధికారులు చాలామంది సమయపాలన పాటించడం లేదు. ఎప్పుడు పడితే అప్పుడు రావడం, మధ్యలోనే లేసి వెళ్లిపోవడం బండి ఆత్మకూరు మండలంలో ఎక్కువగా జరుగుతుంది. ప్రజా పరిష్కార వేదికపై అధికారులకు ఉండే చిత్త శుద్ధి ఇదేనా అని మండల ప్రజలు ఆలోచిస్తున్నారు.అసలు బండి ఆత్మకూరు




మండలంలో ప్రజా పరిష్కార వేదికలో మంది ఏఏ శాఖల అధికారులు వస్తున్నారు సంతకాలు కూడా చేయించుకొని వైనం. ఇప్పుడు ఎవరు వస్తుంటారు తెలియదు ఎప్పుడు ఎవరు వెళ్తుంటారో తెలియదు. అసలు బండి ఆత్మకూరు మండలంలో జరిగే ప్రజా పరిష్కార వేదికలో పర్యవేక్షణ చేయవలసిన అధికారి ఎవరో కూడా తెలియని పరిస్థితిలో ప్రజా పరిష్కార వేదిక జరగడం బాధాకరం. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ బండి ఆత్మకూరు మండలంలో ప్రజా పరిష్కార వేదికలో హాజరు కాని వారిపై సమయపాలన పాటించని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా స్థాయిలోనే అధికారులు ప్రజా పరిష్కార వేదికలో పాల్గొంటుంటే మండల స్థాయిలో జరిగే ప్రజా పరిష్కార వేదికలో అధికారులు పూర్తి సమయం కేటాయించకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. మండలంలో జరిగే ప్రతి సోమవారం ప్రజా పరిష్కార వేదికలో ఒక్క అర్జీ కూడా లేకపోవడం చూస్తే ప్రజా పరిష్కార వేదికపై అధికారులకు ఉన్న శ్రద్ధ అవగతం అవుతుంది. ఇప్పటికైనా బండి ఆత్మకూరు మండలంలో ప్రజా పరిష్కార వేదికపై మండల ప్రజలకు అవగాహన కల్పిస్తారని, పూర్తి సమయం కేటాయిస్తారని ఆశిద్దాం.

## దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియా.



ఆంధ్రప్రగతి నంద్యాల డిసెంబర్ 23: దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న నిషేధిత భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను రైతులకు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి రాజుకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, డి పట్టా భూములు గత 12 సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి తాసిల్దారులు, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయామని బాధిత రైతులు విన్నవించడంతో ఇందుకు సంబంధించిన రికార్డులను క్షేత్రస్థాయి కార్యాలయాల నుండి తెప్పించుకొని భూ స వ ు స ్య ల న ు ప రిష్కరించాము న్నారు. ఇందుకు సంబంధించి తాసిల్దార్లు, ఆర్డీవోలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని రిజిస్ట్రార్ ను కలెక్టర్ ఆదేశించారు. దీర్ఘకాలిక భూ సమస్య బాధితులైన నంద్యాల మండలం మూల సాగరం గ్రామ నివాసి జనాపాల శాంతి సర్వే నెంబర్ 2391 లో 0. 93 ఎకరాలు, కోవెలకుంట్ల బడపూడి సురేంద్ర సర్వేనెంబర్ 390-1 లో 3.27, డోన్ మండలం ఉంగరాణిగుండ్ల గ్రామంలో జి. వెంకట శివ రెడ్డి సర్వే నంబర్ 248లో 8.32, డోన్ మండలం దేవరబండ గ్రామంలో కె.వెంకట కుమార్ సర్వే నంబర్ 127లో 2.73, బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లి గ్రామంలో గొర్లగుట్ట చిన్న మద్దయ్య సర్వేనెంబర్ 779/1లో 3.79 ఎకరాలు, బనగానపల్లి మండలం పాండ్లపు గ్రామంలో చాకలి బాలరాజు చాకలి నరసింహుడు సర్వే నెంబర్ 9-1 లో 3.75 ఎకరాలు, మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో మనిమల మురళీ %o/శీ% రమణ రెడ్డి సర్వేనెంబర్ 161/1%ూ% లో 4.86 ఎకరాలు, మిడుతూరు మండలం సుంకేసుల గ్రామంలో యు. ఏళ్ల సుబ్బయ్య సర్వేనెంబర్ 435 లో 3.61 ఎకరాల ఉత్తర్వుల డి నోటిఫై పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.

## విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.!

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 23: నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. 1).మా అమ్మ నుండి మాకు సంక్రమించిన ఉమ్మడి ఆస్తి తన వద్ద ఉంచుకొని బాగపరిష్కారం చేయకుండా నీకు ఎలాంటి సంబంధం లేదని మా రెండవ తమ్ముడు రామ్మోహన్ రావు నన్ను బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని డోన్ పట్టణానికి చెందిన రామచంద్రరావు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నాకు 2020 సంవత్సరంలో మూడు లక్షలు 10 తులాలు బంగారు ఇచ్చి మా తల్లిదండ్రులు కొత్తపల్లి గ్రామానికి చెందిన లోకేష్ అనే వ్యక్తితో వివాహం చేయడం జరిగింది. ఇప్పుడు ఇంకా అదనపు కట్నం తీసుకురావాలని నా భర్త వారి కుటుంబ సభ్యులు నన్ను శారీరికంగా మానసికంగా వేధిస్తూ ఇంటి నుంచి బయటికి గెంటివేసిరని ప్రస్తుతం మా తల్లిదండ్రుల వద్ద ఉండగా నా భర్తకు మరొక పెళ్లి చేస్తారని బెదిరిస్తున్నారని నాకు న్యాయం చేయండి అని గోస్పాడు మండలానికి చెందిన నాగ తులసి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా %ూ.+.=.ూ% ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## రైతులకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 23: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీలో రైతులు చేసిన పోరాటం ఫలితంగా వెనక్కి తగ్గి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తామని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందిస్తామని, విద్యుత్ డిస్కంల ప్రైవేటీకరణను ఆపేందుకు సిద్ధమని రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను నేటి వరకు నెరవేర్చక పోవడం రైతులపై మోడీ ప్రభుత్వానికి ఉండే చిత్తశుద్ధిని బయటపెడుతుందని రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి రమేష్ కుమార్,ఏ రాజశేఖర్, రైతు సంఘము జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం వారు మాట్లాడుతూ మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ డిస్కముల ప్రైవేటీకరణ ఆపాలని, ఢిల్లీలో గతంలో సంవత్సరం పాటు పోరాటం చేసిన రైతులకు మోడీ ప్రభుత్వం తలొగ్గి సమస్యలు పరిష్కారం చేస్తామని రాతపూర్వకంగా సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చి నేటి వరకు నెరవేర్చకపోవడం చాలా దుర్మార్గమని వాటిని నెరవేర్చాలని కోరుతూ దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు ఆందోళన తెలియజేస్తు ఉంటే నిరంకుశంగా వ్యవహరించి ఎక్కడికక్కడ రైతుల ను అణచివేయడం చాలా దుర్మార్గమని, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని దొడ్డి దారిలో అమలు చేయడం సరైనది కాదని,నోయిడా -గ్రేటర్ నోయిడా లో రైతులందరినీ జైల్లో వేయడం నిరంకుశ ప్రభుత్వానికి నిదర్శనమని వెంటనే జైలు నుంచి రైతులను విడుదల చేయాలని,ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై కర్కశంగా వ్యవహరిస్తూ చేస్తున్న అణచివేతను ఆపాలని, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ప్రాణాలను కాపాడాలని సుప్రీంకోర్టు చెప్పిన స్పందించకుండా నిర్లక్ష్యంగా ఉండడం రైతుల జీవితాలతో చెలగాటం ఆడటం సరైనది కాదని ఈ విధానం మోడీ ప్రభుత్వం అనుసరిస్తుందని ఇప్పటికైనా రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికులను పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు నయా బానిసలుగా చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదని, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కృషి చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రతినెలా పింఛన్ అమలు చేయాలని, ప్రకృతి వలన ఇప్పటికే నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ క్రింది ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని కోరారు.